ఆఖరి మజిలీకి ముక్తి ఆశ్రమ్

ముక్తి ఆశ్రమ్‌లో రాజేశ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

మంథని, జూన్ 22: మంథని పట్టణంలోని శ్రీపాదకాలనీలోని ఓ ఇంట్లో అద్దెకు నివసిస్తున్న ఓరుగంటి రాజేశ్ ఇటీవల మృతి చెందగా అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇంటి యజమాని నిరాకరించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా పరిషత్ పుట్ట మధూకర్ రాజేశ్ ఆఖరి మజిలీ నిర్వహించుకునేందుకు ముక్తి ఆశ్రమ్‌లో చోటు కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ముక్తి ఆశ్రమ్‌లో రాజేశ్ కుటుంబ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. ఇల్లు లేని పేదలు బంధువుల అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు వీలుగా ముక్తి ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడంపై పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథని, జూన్ 22 : పలు బాధిత కుటుంబాలను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. పోచమ్మవాడలోని లక్కాకుల రాకేశ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, అదే వాడలోని యువకుడు బుద్ధార్థి వర్షిత్ విద్యుత్ షాక్‌తో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పుట్ట మధూకర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి : సీఎండీ

గోదావరిఖని, జూన్ 22 : సింగరేణి విద్యా సంస్థల్లో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్ది వంద శాతం ఫలితాలు సాధించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ సూచించారు. శనివారం సింగరేణి భవన్‌లో సీఎండీ సింగరేణి విద్యాసంస్థల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఖర్చుకు వెనుకాడకుండా పాఠశాలల ఆధునీకరణ చేపడుతామన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా రామగుండం రీజియన్ 2లోని సెక్టర్ 3 పాఠశాలలో సీబీఎస్ బోధనను త్వరలోనే ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. సింగరేణి విద్యా సంస్థలను దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లపై ఉందన్నారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా సివిల్ జడ్జి న్యాయస్థానం, సిరిసిల్ల గారి సన్నిధిలో
టి.ఓ.పి. నెం. 02/2023
గుండా అజిత్ రెడ్డి ... పిటీషనర్స్
1) గుండా గోవిందు @ గోవిందు రెడ్డి
2) గుండా పద్మ
3) కళ్ళెం విజయేందర్ రెడ్డి
4) గుండా అనూష @ కళ్ళెం నీరజ
5) గుండా @ ముచే లహరి ... రెస్పాండెంట్స్
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న రెస్పాండెంట్ నెం. 5 అయిన గుండా @ ముచే లహరి, భర్త: పృథ్వీనందన్, వయసు 25 సంవత్సరాలు, వృత్తి గృహిణి, నివాసం: T2-830 (పాత), 1455 (కొత్త) GV8, కమన్‌పూర్ గ్రామం, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా గారు, తమరి హాజరు నిమిత్తం పై న్యాయస్థానంలో గౌరవ వేములవాడ జూనియర్ కోర్టు దావా నెం. 211/2020 మరియు 21/2021 నుండి 1వ అధనపు జిల్లా కోర్టు దావా నెం. 3/2020 కి ''కేసు ట్రాన్స్‌ఫర్'' జారీ కోరుకు పై టి.ఓ.పి. నెం. 02/2023 ప్రిన్సిపల్ జిల్లా సివిల్ జడ్జి కోర్టులో వేసియున్నారు. ఇట్టి కేసు తేది: 25-06-2024 రోజున పై న్యాయ స్థానంలో కలదు. ఇట్టి కేసుకు హాజరు కావాలని పై న్యాయ స్థానంలో తేది. 25-06-2024 రోజున ఉ. 10-30 నిలకు స్వతహాగా కాని లేదా ప్లీడర్ ద్వారా గాని హాజరు అయి జవాబు ఇవ్వగలరు. లేనిచో పిటిషనర్ గారు దాఖలు చేసిన కేసును విచారించి పిటిషనర్ గారికి ''కేసు ట్రాన్స్‌ఫర్'' జారీ చేయబడును అని తెలియజేయునైనది.
// న్యాయస్థానం వారి ఉత్తర్వు క్రమము //
తేది: 22-06-2024 స్థలం: సిరిసిల్ల
సం/- సి.హెచ్. మహేష్ గౌడ్, వి. ప్రశాంత్, అడ్వకేట్స్
సిరిసిల్ల, సెల్ నెం. 9849092590.

అక్రమ రవాణాపై కఠిన చర్యలు

మంథని, జూన్ 22: అక్రమంగా ఎవరైనా ఇసుక, మట్టి రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంథని ఆర్డీవో హనుమానాయక్ హెచ్చరించారు. ఆర్డీవో కార్యాలయంలో డివిజన్‌లోని ఆయా మండలాల తహసీల్దార్లతో శనివారం ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మట్టి, ఇసుక రవాణా చేస్తే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అక్రమ దందాలు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించమన్నారు. కార్యక్రమంలో మంథని, రామగిరి, ముత్తారం తహసీల్దార్లు డీ రాజయ్య, రాంచందర్‌రావు, సుమన్, సిబ్బంది ఉన్నారు.

దుకాణాల్లో తనిఖీలు

మంథని, జూన్ 22: పట్టణంలోని పలు షాపులను తూనికలు కొలతల అధికారులు శనివారం తనిఖీ చేశారు. పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న పలు హార్డ్‌వేర్, ప్లైవుడ్ షాపులతోపాటు పలు కిరాణాలను, పండ్ల దుకాణాల్లో తనిఖీ నిర్వహించారు. ఎలక్ట్రికల్ కాంటాలను పరిశీలించి స్టాంపు, తూకాలు సరిగ్గా లేని కాంటాలను సీజ్ చేయడంతో పాటు ఆరుగురు వ్యాపారులపై కేసులు నమోదు చేసి, రూ.31,500 జరిమానా విధించినట్లు తూనికలు కొలతల జిల్లా అధికారి విశ్వేశ్వర్ వెల్లడించారు.

పాలిసెట్ అభ్యర్థుల పత్రాల పరిశీలన

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 22 : గోదావరిఖని లోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో 2024 పాలిసెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన జరుగుతోందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ తెలిపారు. ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు పాలిసెట్ ర్యాంకు కార్డు టికెట్, పదో తరగతి మెమో, నాల్గో తరగతి నుంచి పదో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయం సర్టిఫికెట్, పదోతరగతి టీసీ, ఆధార్‌కార్డు, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల ఒరిజినల్స్, జిరాక్స్ కాపీలతో హాజరుకావాలన్నారు.

స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక

రామగిరి, జూన్ 22 : వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవం పురస్కరించుకొని పలు రంగాల్లో కృషి చేస్తున్న పలువురిని స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేశారు. మండలంలోని కల్వచర్లకు చెందిన మాజీ సర్పంచ్ గంట పద్మ చేసిన సామాజిక సేవలను గుర్తించి స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షుడు వైద్యుల మధుకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 26న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఆమెకు పురస్కారం అందజేస్తారని తెలిపారు

మల్టీజోన్‌లో 19 మంది సీఐల బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 22: తెలంగాణ మల్టీజోన్ పరిధిలో 19 మంది సీఐలను బదిలీ చేస్తూ శనివారం ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్ 2 రామగుండంలో పని చేస్తున్న సీఐ సీహెచ్ రాజమౌళిని డబ్ల్యూపీఎస్ శ్రీరాంపూర్‌కు బదిలీ చేయగా మల్టీజోన్ 1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఐజీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉపయోగపడే పనులనే చేయాలి

పెద్దపల్లిరూరల్, జూన్ 22: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలకు ఉపయోగపడే పనులనే చేపట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పనుల్లో ప్రధానంగా వ్యవసాయ సంబంధిత పనులను ఎక్కువగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో ఏపీడీ సత్యనారాయణతోపాటు జిల్లాలోని ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద
- హెల్త్ క్యాంప్ ప్రారంభం

పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద

పెద్దపల్లి కమాన్, జూన్ 22 : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద సూచించారు. శనివారం పెద్దపల్లి జిల్లా న్యాయాధికారుల సమీక్షా సమావేశానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందకు, పెద్దపల్లి ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ హేమంత్‌కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లకిడి భాస్కర్, జనరల్ సెక్రటరీ కోటగిరి శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన తర్వాత కోర్టు ప్రాంగణంలో మొక్కను నాటారు. కోర్టు ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా వైద్యారోగ్య శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి జస్టిస్ నంద మాట్లాడుతూ, దేవుడి ఆశీర్వాదంతో పెద్దపల్లిలో హెల్త్ క్యాంపు ప్రారంభించే అవకాశం రావడం సంతోషంగా ఉందని, మంచి ఆరోగ్యం ప్రతి మనిషికి అవసరమన్నారు. ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, సీఐ కృష్ణ, డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్‌కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, జిల్లా చైర్మన్ రాజగోపాల్, వైస్ చైర్మన్ తూము రవీందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్‌ను సందర్శన

పెద్దపల్లి, జూన్22: పెద్దపల్లి మినీట్యాంక్ బండ్‌ను జిల్లా కోర్టు ప్రిన్సిపల్, సెషన్ జడ్జి డాక్టర్ డీ హేమంత్ కుమార్‌తో కలిసి హైకోర్టు జడ్జి నంద సందర్శించారు. శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్‌ను సందర్శించారు. జడ్జికి డాక్టర్ దాసరి మమతారెడ్డి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. మినీ ట్యాంక్ బండ్ గురించి మమతా రెడ్డి జడ్జికి వివరించారు. ఇక్కడ కౌన్సిలర్లు పాగాల సోనీ శ్రీకాంత్, షాహిదా సాబీర్‌ఖాన్, పోతాని పురుషోత్తం, మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పెద్దపల్లిలోని జిల్లా ఉన్నత పాఠశాలల సందర్శన

పెద్దపల్లి కమాన్: పెద్దపల్లి జడ్పీ స్కూల్ పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి కమాన్, జూన్ 22 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న ప్లే గ్రౌండ్, భోజనశాల తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో స్టాఫ్ వివరాలు, విద్యార్థుల సంఖ్య తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి టాయిలెట్స్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పాఠశాలల్లో వర్షపు నీరు నిలువకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఎంఈవో సురేందర్, ప్రధానోపాధ్యాయురాలు టీ అరుణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ప్రవంతి, రజిని, మెప్మా డీఎంసీ మానిక, ఉపాధ్యాయులు అధికారులున్నారు.

ఇబ్బందులు కలుగద్దు

పెద్దపల్లిరూరల్, జూన్ 22: తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం వచ్చే ప్రజలు, విద్యార్థులు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కలెక్టర్ పెద్దపల్లి తమసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. తహసీల్దార్ రాజ్‌కుమార్‌తోపాటు కార్యాలయ సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ధరణి పెండింగ్ ధరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇక్కడ తహసీల్దార్ రాజ్‌కుమార్, అధికారులున్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

పెద్దపల్లి, జూన్ 22: పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్ కోయ శ్రీహర్షకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి, శాలువాతో సన్మానించారు.

కార్మిక కుటుంబానికి చేయూత

యైటింక్లయిన్ కాలనీ జూన్ 22 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కొంకటి అంజయ్య కుటుంబానికి తోటి ఉద్యోగులు తమవంతు ఆర్థిక చేయూత అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. శనివారం ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్‌తో కలిసి జూలపల్లిలోని ఆయన ఇంటి వద్ద సేకరించిన రూ.లక్షను అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాజలింగం, పడాల యాదగిరి, సిబ్బంది ఉన్నారు.

పోలీసు అధికారులకు సేవా పతకాలు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 22: తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ అవిర్భావ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి సేవా పతకాలను ప్రకటించింది. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజుకు రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా పతకం లభించగా, రాష్ట్ర సేవా పతకాలు పొందిన వారిలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ టీ మల్లారెడ్డి, ఎస్ఐ కళాధర్‌రెడ్డి, గోదావరిఖని టూటౌన్ ఏఎస్ఐ డీ స్వామి, వన్‌టౌన్ ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి ఉన్నారు.

కంచర బావి శుభ్రం చేయాలి

కంచర బావిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, జూన్ 22: పట్టణంలోని కంచర బావిని శుభ్రం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డా.దాసరి మమతారెడ్డి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. పెద్దపల్లి పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్న కంచర బావిని శనివారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా కంచర బావి వేసవికాలంలోనూ నీరు అడుగంటకుండా పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్నదన్నారు. వర్షాలతో బావిలోకి మురికినీరు చేరిందని, 2 రోజుల్లో బావిని శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఇక్కడ కౌన్సిలర్లు షాహిదా సాబీర్ ఖాన్, పోతాని పురుషోత్తం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


కాల్వశ్రీరాంపూర్ : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, జూన్ 22: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.47లక్షల 40వేల 292 కల్యాణలక్ష్మి చెక్కులను మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

కాల్వశ్రీరాంపూర్, జూన్ 22: ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. రైతులు తీసుకున్న రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాల్వశ్రీరాంపూర్‌లో ఎమ్మెల్యే విజయరమణారావు శనివారం స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి మండలాధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, నాయకులు అల్లం దేవేందర్, ఇంద్రకరణ్ రెడ్డి, తదితరులున్నారు.

ముత్తారం, జూన్ 22: మండలంలో రుణమాఫీపై కాంగ్రెస్ శ్రేణులు సంబురాలను నిర్వహించారు. ఇక్కడ నాయకులు బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ యాదగిరిరావు, గాదం శ్రీనివాస్, తదితరులున్నారు.

వంద శాతం బూడిద వినియోగం

జ్యోతినగర్, జూన్ 22: రామగుండం ఎన్టీపీసీలో మూడు సంవత్సరాల్లో విడుదలైన ఫ్లైయాష్ బూడిదను వందశాతం వినియోగంలోకి తీసుకువచ్చినట్లు యాజమాన్యం ప్రకటనలో పేర్కొంది. ఫ్లైయాష్‌ను పారదర్శకంగా ఏజెన్సీలకు సరఫరా చేశామన్నారు. బూడిద వనరులను సమర్థవంతంగా నిర్వహించి పర్యావరణ బాధ్యతలో రామగుండం ఎన్టీపీసీ అంకితభావంతో పని చేసినట్లుగా వివరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

యైటింక్లయిన్ కాలనీ జూన్ 22 : రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలపై సింగరేణి ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జూపాక కృష్ణమూర్తి సూచించారు. శనివారం ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-1 ప్రాజెక్టు కృషి భవన్‌లో ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట సేఫ్టీ అధికారి భరత్ కుమార్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పోలీసు సిబ్బంది వెంకటేశ్, శ్రీనివాస్ తదితరున్నారు.

ఏరువాక పౌర్ణమి వేడుకలు

కుమ్మరికుంటలో గో వృషభ కల్యాణంలో ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ దంపతులు

జూలపల్లి, జూన్ 22 : కుమ్మరికుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారరం ఏరువాక పౌర్ణమి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేదపండితులు శాస్త్రోక్తంగా గోవృషభ కల్యాణం జరిపించారు. వరుణుడు కరుణించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాప, గొడ్డుగోదా సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, మాజీ సర్పంచ్ మేచినేని సంతోశ్‌రావు, నాయకులు కామ రాజు, కుంట రాజేశ్వర్‌రెడ్డి, దిడ్డి శంకరయ్య, ఓరుగంటి రవీందర్‌రావు, ఆవుల గోపాల్, తమ్మడవేని మధుకర్, సాయిని శేఖర్‌రావు, కొత్త రాజు, తుమ్మ రాజేశం, తుమ్మ నర్సింగం, వేదపండితులు ఓంకారం, రామచంద్రం, బండవరం రామాంజం, బండవరం శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఓదెల, జూన్ 22: మడక గ్రామంలో గో కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు కల్యాణాన్ని ఆసక్తిగా తిలకించారు. ఇక్కడ వేద పండితుడు నందగిరి శ్రీనివాసశర్మ, డీఏవో తూము రవీందర్, మాజీ ఎంపీటీసీ ముత్తయ్య, కాంగ్రెస్ నాయకుడు ప్రేంసాగర్‌రెడ్డి, రైతులున్నారు.

కుట్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ

పెద్దపల్లి, జూన్ 22: ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తుల కుట్టు పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ ఆదేశించారు. శనివారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న మహిళా శక్తి సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా ట్రైలర్స్‌కు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి రవీందర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మున్సిపల్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, రామగిరిలోని మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం జరుగనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్-పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్-పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

జ్యోతినగర్, జూన్ 22: అంగన్‌వాటీ టీచర్లు పిల్లల సంపూర్ణాభివద్ధికి తోడ్పాటును అందించాలని అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సూచించారు. శనివారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఆపరేటర్ల పరీక్ష రెండు భాషల్లో ఉండాలి

గోదావరిఖని, జూన్ 22: ఈ నెల 30న నిర్వహించే ఇంటర్నల్ ఈపీ ఆపరేటర్ల పరీక్షను తెలుగుతోపాటు ఆంగ్లంలోనూ ఉండాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ యాజమాన్యాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఆంగ్లంలో చదువుకున్న విద్యావంతులు కంపెనీలో అధికంగా ఉన్నారన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 22: టీపీసీసీ కార్యదర్శి పెద్దెల్లి ప్రకాశ్ తల్లి మధునమ్మ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ సంజయ్ గాంధీనగర్‌లోని పెద్దెల్లి ప్రకాశ్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మధునమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కాంట్రాక్టు కార్మికుడి మృతి

యైటింక్లయిన్ కాలనీ జూన్ 22 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో కాంట్రాక్టు ఉద్యోగి జనగామ శర్మ మృతి చెందాడు. తోటి ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామానికి చెందిన శర్మ వీకేపీ గనిలో వెల్డింగ్ పనులు చేసేందుకు కాంట్రాక్టు కార్మికుడిగా విధుల్లో చేరాడు. శుక్రవారం సెకండ్ షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తుండగా